నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

మంగళవారం | 3 ఫిబ్రవరి 2026 | పేజీలు 8




## ఉపాధి నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా అభివృద్ధి అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జి రామ్ జి పథకంగా మార్పు చేస్తున్నందున మంజూరైన పనులన్నీ శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పేరు మార్పు నేపథ్యంలో రెండు నెలల్లో ఎలాంటి మంజూరులు ఉండవన్నారు. మంజూరైన పనులని పూర్తి చేయాలని, పూర్తి చేసిన పనులకు తక్షణమే బిల్లులు ఆన్‌లైన్‌లో సమర్పిం చాలన్నారు. అధికారులు జాప్యం చేయరాదని సూచించారు. 233 గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులు జరగకపో వడంపై అధికారులను నిలదీశారు. నిజాంపట్నంలో జలశక్తి అభియాన్ పనుల జాప్యంపై అరా తీశారు. రేపల్లెలో మురికినీరు ఇంకుడు గుంతల నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. పల్లె పండుగలో 350 పనులు మంజూరు కాగా కేవలం 136 పనులు పురోగతిలో ఉండడం ఏమిటని నిలదీశారు. ఉగాది నాటికి 6, 441 గృహ నిర్మాణాలు పూర్తి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. మార్చి 18 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

- సీఎం చంద్రబాబు సమర్థతతో అభివృద్ధి గాడిలో రాష్ట్రం
- దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ ఛార్జీల తగ్గింపు
- రూ. 17.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు
- 7.40 కోట్ల ఆర్అండ్‌బి రోడ్లకు శంకుస్థాపనలో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: పాలనపై అవగాహన, అనుభవం లేని వ్యక్తికి అధికారాన్ని అప్పగించడం వల్ల గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక పోగా, పదేళ్ల పాలనలో వెనుకబాటుకు గురైందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆ పరిస్థితిని ప్రత్యక్షంగా అనుభవించిన ప్రజలే అపార అనుభవం, సమర్థత కలిగిన చంద్రబాబు నాయుడుకు మళ్లీ ముఖ్యమంత్రి పదవి అప్పగించారని తెలిపారు. సోమవారం పర్చూరు నియోజకవర్గంలోని యద్దనపూడి, మార్టూరు మండలాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తాను మంత్రి అయిన అనంతరం తొలిసారిగా యనమ దల విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశామని, ఆ తరువాతే రాష్ట్రవ్యాప్తంగా 200కుపైగా ఉపకేంద్రాలకు శంకుస్థాప నలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ట్రూ-అప్ చార్జీల పేరిట సామాన్యులపై విద్యుత్ భారం మోపారని, ఆ భారాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

**యద్దనపూడి అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఐదేళ్ల రాక్షస పాలన అనంతరం చంద్రబాబు నాయకత్వంలో

మిగతా 6లో

# 57 ఏళ్ల ప్రకాశం ప్రగతికి కొత్త దిశ



### కలెక్టరేట్‌లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో జిల్లా అవతరణ దినోత్సవ వేడుకలు

### ప్రజల భాగస్వామ్యంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని పిలుపు

### ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు శోభ

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో శనివారం 57వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఆవిర్భావానికి గుర్తుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ సుచిత్ర వీరయ్యచౌదరి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఆవిర్భావ చరిత్రను స్మరించుకుంటూ, జిల్లా అభివృద్ధిలో గత 57 ఏళ్ల ప్రయాణాన్ని అధికారులు వివరించారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్య, మౌలిక వసతుల రంగాల్లో జిల్లా సాధించిన పురోగతిని ప్రస్తావించారు. రాబోయే కాలంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టి కృషి అవసరమని పలువురు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని

మిగతా 6లో





## పాకలలో బీచ్ ఫెస్టివల్‌కు వినతి

### కలెక్టర్, జెసిలను కలసిన దామచర్ల సత్య

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా పాకలలో ఈనెల 14, 15 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ కోరారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును సోమవారం ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా జాయింట్ కలెక్టరు కల్పనా కుమారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## అంగన్వాడీ టీచర్ కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం



ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలం రాయవారిపాలెంలో హత్యకు గురైన అంగన్వాడీ టీచర్ హనుమాయమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. రాయవారిపాలెం గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేసిన హనుమాయమ్మను గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు కక్ష సాధింపుతో ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ అమానుష ఘటనలో ప్రాణాలు కోల్పోయిన హనుమాయమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో రూ.3 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది. ఈ మేరకు మంజూరైన చెక్కును సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కుటుంబ సభ్యులకు అందజేశారు. హనుమాయమ్మ హత్య అత్యంత దారుణమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లూరు, మేనేజర్న్యూస్: ప్రభుత్వం సచివాలయాల్లో, పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆధార్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో సుశీలత అన్నారు. సోమవారం కొల్లూరు 3 సచివాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రానికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ప్రజలకు ఆధార సేవలు అందించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసింది అన్నారు. 17 సంవత్సరాల పిల్లలు ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆధార్ కార్డులో చిరునామాల మార్పు పుట్టిన తేదీ తదితర సేవలను ప్రజలందరూ పొందవచ్చు అన్నారు. కొన్ని సేవలను ఉచితంగా మరియు కొన్ని సేవలను నామమాత్రపు రుసుముతో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 3 వ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## 2 నుంచి ప్రారంభమైన ఆధార్ మార్పులు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 2,3,4 వ తేదీలలో పోస్టల్ శాఖ వారి సహకారంతో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయడమైనదని సబ్ పోస్ట్ మాస్టర్ ఆర్ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు క్యాంపు నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆధార్ కార్డు నందు మార్పులు చేర్పులు చేయబడతాయ న్నారు. ప్రాసెసింగ్ ఫీజు రూ 75లు లేదా రూ 125 లు చెల్లించ వలసి ఉంటుందన్నారు. మార్పు చేయవలసిన వారు రుజువులతో పై క్యాంపు నకు విచ్చేసి అక్కడ అధికారులతో సంప్రదించాలని సబ్ పోస్ట్ మాస్టర్ చంద్రశేఖర్ తెలిపారు.



## ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


నిజాంపట్నం, మేజర్న్యూస్: పరమ పవిత్రమైన తిరుపతి దేవాలయం ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని టిడిపి చేసిన ఆరోపణలో నిజం లేదని న్యాయస్థానాలు, సిట్ అధికారులు ఎప్పుడో తెలిపినప్పటికీ కూటమి ప్రభుత్వం నాయకులు తిరుపతి ప్రసాదం లడ్డులో జంతు కొవ్వు కలిసిందని అసత్య ఆరోప ణలు చేస్తుందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ఫెక్సీలు ఏర్పాటు చేయడం హేమమాలిన చర్య అన్నారు. ఫెక్సీలు ఏర్పాటు చేసిన వారిని తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులతో కలిసి నిజాంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## మార్కండేయులకు డాక్టరేట్ పట్టా

వేటపాలెం, మేజర్న్యూస్: వేటపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ గౌరవం దక్కినట్లు మార్కండేయులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, బంధువులు ఫోన్ ద్వారా ఆయనను అభినందించారు. మార్కండేయులు సాధించిన ఈ ఘనత వేటపాలెం మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# రైతులకు భూహక్కు పత్రాలు





రేపల్లె, మేజర్న్యూస్: రైతుల భూ హక్కులకు చట్టబద్ధమైన భరోసా కల్పించడంలో ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. మండలంలోని కారుమూరు గ్రామంలో నిర్వహిం చిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి భూ రికార్డుల పేరుతో రైతులను అయోమయంలోకి నెట్టిన విధానాలకు ముగింపు పడిందన్నారు. రైతుల భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ.. ప్రజల విశ్వాసాన్ని చాటుకుందన్నారు. గతంలో భూ రికార్డుల పేరుతో రైతులు ఎదుర్కొన్న అన్యాయం, అయోమయం, వివాదాలకు ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన ముగింపు పలుకుతోందని తెలిపారు. పట్టాదార్ పాస్బుక్స్ ద్వారా భూమి హక్కులపై పూర్తి స్పష్టత, పారదర్శకత నెలకొంటుందని చెప్పారు. రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు, పంట బీమా వంటి సదుపాయాలను సులభంగా పొందేందుకు పట్టాదార్ పాస్ పుస్తకాలు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. రైతు సంక్షేమం కేవలం నినాదంగా కాకుండా, అమలులో కనిపించే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. భూ వ్యవహారాల్లో రాజకీయ ప్రయోజనాల కోసం గందరగోళం సృష్టించిన గత విధానాలకు భిన్నంగా, నేటి ప్రభుత్వం పారదర్శక పాలన, బాధ్యతాయుత వ్యవస్థ వైపు దూసుకెళ్తోందని వ్యాఖ్యానించారు. ఆర్ డి ఓ రామలక్ష్మి మాట్లాడుతూ రైతులు తమ భూమి వివరాలను పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే తక్షణమే రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు, గ్రామ సర్పంచ్ గుడి రమాదేవి అంకసుబ్బారావు, జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్, పెదలంక రాంబాబు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సెయింట్ఆన్స్‌లో జేఎన్‌టీయూకే పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్లు




వేటపాలెం, మేజర్న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం జేఎన్‌టీయూ క కాకినాడ ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్ (పురుషులు, స్త్రీలు), బాడీ బిల్డింగ్ (పురుషులు), వెయిట్ లిఫ్టింగ్ (పురుషులు, స్త్రీలు) ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్లు మరియు యూనివర్సిటీ టీం సెలక్షన్స్ ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీశ్ బాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం మెరుగుపడితే మానసిక ఆరోగ్యం కూడా దృఢమవుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పి. జనార్ధన్ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగాలని సూచించారు. జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలోని వివిధ కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు వసతి, భోజన ఏర్పాట్లు చేసినట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు, జేఎన్‌టీ యూకే స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు అన్నం శ్రీనివా సరావు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాం కుమార్ (జేఎన్‌టీయూకే) పరిశీలకులుగా హాజ రయ్యారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బా రావు, వనమా దొర నాగ సాయినాద్, ఆర్.వి. రమణ మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐహెచ్ఆర్సీ జెనీవా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చేబ్రోలు రాజేశ్వరి



చీరాల, మేజర్న్యూస్: అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఐహెచ్ఆర్సి) జెనీవా ఇండియన్ నేషనల్ చాప్టర్‌కు జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చీరాలకు చెందిన న్యాయవాది చేబ్రోలు రాజేశ్వరి నియమతులయ్యారు. ఈ మేరకు ఐహెచ్ఆర్సి జెనీవా భారత జాతీయ అధ్యక్షుడు, అంతర్జాతీయ రాయబారి డాక్టర్ కె. రాజా నందన్ విజ్ఞాన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మం డలితో సంప్రదింపుల హోదా కలిగి, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్ కార్యాలయంతో అనుబంధంగా పనిచేస్తున్న ఐహెచ్ఆర్సి జెనీవా, మానవ హక్కుల పరిరక్షణ మరియు శాంతి ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త సంస్థగా గుర్తింపు పొందింది. రాజేశ్వరి చేబ్రోలు నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఆమె పదవీకాలం రెండేళ్లుగా ఉంటుందని, పనితీరు సంతృప్తికరంగా ఉంటే పునరుద్ధరణకు అవకాశం ఉంటుందని తెలిపారు. జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆమె జాతీయ, ప్రాంతీయ సమావేశాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ఈవెంట్ల నిర్వహణ, లాజిస్టిక్స్ సమన్వయం, రాష్ట్ర కమిటీలు మరియు అంతర్జాతీయ భాగస్వాములతో అనుసంధానం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా ఐహెచ్ఆర్సి జెనీవా ఆమె నియామకానికి అభినందనలు తెలియజేస్తూ, మానవ హక్కుల పరిరక్షణ దిశగా ఆమె సేవలు సంస్థకు మరింత బలాన్ని చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

## విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి



నగరం, మేజర్న్యూస్: పొలం ఉన్న ప్రతి రైతు ఆయా రైతు సేవా కేంద్రాల్లో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలని స్థానిక మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు అన్నారు. సోమవారం మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల పరిధిలోని 16 రైతు సేవా కేంద్రాలు, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు తమ పొలం వివరాలు నమోదు చేసికునేందుకు ఆధార్ కార్డుకి లింక్ అయిన మొబైల్ నెంబరు, పట్టాదారు పాస్ పుస్తకం లేక 1బితో ఆయా రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. రబీ సీజన్‌లో ప్రతి రైతు ఈ–పంట నమోదు, ఈకేవైసీ, ఎపిఎఐఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసికోవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం నుం చి వచ్చే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, పంటల భీమా, ఇతర రాయి తీలు నిలిపివేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెవెన్యూ క్లినిక్‌కు మూడు అర్జీలు

చిన్నగంజాం, మేజర్న్యూస్: చిన్నగంజాం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కు మూడు అర్జీలు వచ్చాయని తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు తెలిపారు. ఈ మూడు సర్వే కొరకు చేసుకున్న దరఖాస్తులుగా ఆయన పేర్కొన్నారు. మూడు దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ధనలక్ష్మి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,రెవెన్యూ కార్యాలయ సిబ్బంది,అర్జీదారులు పాల్గొన్నారు.



## కారంచేడు గ్రీవెన్స్‌లో మూడో అర్జీలు

కారంచేడు, మేజర్న్యూస్: కారంచేడు తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని కారంచేడు తాసిల్దార్ నాగరాజు నిర్వహించారు భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్కు నిర్వహిస్తుందని తెలిపారు నేడు నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ లో మొత్తం మూడు అర్జీలు వచ్చినట్లు తెలిపారు వాటిని చట్టపరిధిలో సమస్య పరిష్కారమని వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన జెసిని కలిసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్న్యూస్: ఒంగోలు నగరంలోని ప్రకాశం భవనంలో సోమవారం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ కల్పన కుమారిని సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు.



## చక్రధర్‌ను అభినందించిన జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్ర ఓబన్నపల్లి పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు చక్రధర్‌ను జెఎన్‌టియు వైస్ ఛాన్సులర్ సిఎస్ఆర్‌కె ప్రసాద్ అభినందిస్తూ అవార్డు అందచేశారు. మండలం నుండి అత్యధిక మంది విద్యార్థుల చేత ఈఈయంటి ఆన్‌లైన్ పరీక్షలు రాయించినందుకు వాకిచర్ల చక్రధర్‌ను అభినందించారు. చక్రధర్‌ను మండల విద్యాశాఖ అధికారులు కె.మాలకొండయ్య, బి.రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

## టిడిపి నేత ఇమామ్ సాహెబ్‌కు ఎమ్మెల్యే కందుల నివాళి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో 1వ వార్డు మెంబర్ షేక్ ఇమామ్ సాహెబ్ అకాల మరణం చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కందుల పరామర్శించి తమ ప్రగాఢసానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## నూతన జెసిని కలిసిన సుచిత్ర వీరయ్య చౌదరి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రకాశం భవనంలో నూతన జాయింట్ కలెక్టర్ కల్పన కుమారిని జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలను చర్చించారు.

## రోడ్లమీద ఆవులు సంచరిస్తే చర్యలు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రధాన రోడ్లమీద ఆవులు, గేదెలు విచ్చలవిడిగా సంచరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఒంగోలు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆవులు, గేదెలు నగరంలోని ప్రధాన రోడ్లమీద తిరుగుతున్నందున ట్రాఫిక్‌కు ఇబ్బందులు వస్తున్నాయని, కొన్ని చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఆవులు, గేదెల యజమానులు వారి పశువులను రోడ్లమీదకు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో తాము బంధించి గోశాలలకు, కార్పొరేషన్ బంధీఖానాకు పంపించడం జరుగుతోంది హెచ్చరించారు.

# పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలుపరచాలని సచివాలయంలో వినతి



పంగులూరు, మేజర్‌న్యూస్: వి బి జి రాంజీ పథకం రద్దుచేసి, 2006 లో అమలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారం పంగులూరులోని సచివాలయం -1 లోని అధికారికి ఉపాధి హామీ కూలీలు వినతిపత్రం అందజేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 39 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేస్తున్నారని, రద్దు చేసిన కార్మిక చట్టాలను తిరిగి అమలు పరచాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంతంలో పేదలకు పనులు కల్పించడంతోపాటు, వలసలను నివారించిందని అన్నారు. ఈ చట్టంలో 90శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం, 10 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించేవని అన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన పథకంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని, అసలే నిధులు లేక కునారిల్లుతున్న రాష్ట్రాలకు ఇది భరించలేని భారమని, దీనివలన ఈ పథకం మూలనపడి పేదలకు ఉపాధి కరువయ్యే అవకాశం ఉందని అన్నారు. అనంతరం సచివాలయ బాధ్యులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తానికొండ సుధాకర్‌రావు, పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఐఐటి మద్రాస్ నుంచి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడికి అరుదైన గౌరవం



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ యిక్కుర్తి రామకోటేశ్వరరావుకి ఐఐటి, మద్రాస్ ఆధ్వర్యంలోని జాతీయ సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత అభ్యాస కార్యక్రమం ద్వారా మూడు విశిష్ట గౌరవాలు లభించాయి. ఈ గౌరవాలను ఐఐటి మద్రాస్ ప్రాంగణంలో ఆయన స్వయంగా స్వీకరించారు. క్రమశిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై లోతైన ఆసక్తి వంటి లక్షణాల కారణంగా ఆయనకు ఎన్‌పిటిఈఎల్ బిలీవర్, ఎన్‌పిటిఈఎల్ ఎన్థూసియస్ట్, ఎన్‌సిటిఈఎల్ డిసిప్లైన్ స్లార్ అనే మూడు ప్రతిష్టాత్మక బిరుదులు జనవరి 1, 2026న ప్రదానం చేయబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా.కె.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రామకోటేశ్వరరావు సాధన సంస్థకు గర్వకారణమని, ఆయన కృషి ఇతర అధ్యాపకులు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని రామకోటేశ్వరరావును అభినందించారు.

# ఉపాధి హామీ పరిరక్షణయాత్రను జయప్రదం చేయండి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు వెంకటేశ్వరరావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీ పథకానికి గాంధీ పేరు తీసివేయడం, అదే విధంగా ఉపాధి హామీ చట్టం మార్పు చేసి చట్టాన్ని నీరు గారుస్తున్న విధానాలను నిరశిస్తూ ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఉపాధిహామీ పథకం పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిశీలకులు తాడికొండ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఒం గోలు అసెంబ్లీ ఇన్‌చార్జ్ బీఆర్ గౌస్ అధ్యక్షతన జరిగిన విలే కర్ల సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్‌రెడ్డి, కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లా డుతూ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల జీవితాలతో బిజెపి ఆటలాడుతుంని, పేద ప్రజల జీవితం మరింత దుర్భరంగా తయారైయ్యిందని, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం కాకుండా కాంగ్రెస్‌పార్టీ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు.

# నిర్మమహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ




పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పార్వతీ దేవి సమేత నిర్మమహేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమైంది. సోమవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నివాసంలో ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక, గోడపత్రికలను ఘనంగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తులందరూ ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి నర్ర నారాయణరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, దేవస్థానం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ధర్మకర్తలు కొనిజేటి లక్ష్మీనారాయణ, నూతక్కి నాగేశ్వరరావు, సోమిశెట్టి శ్రీనివాసులు, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో యథావిధిగా నీటి సరఫరా: కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఈనెల 3వతేది నుంచి 5వతేది వరకు నగరంలో తాగునీటి సరఫరా యథావిధిగాకొనసాగుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రంగరాయుడు చెరువు వద్ద పైప్‌లైన్‌లు మార్చాల్సి వస్తున్నందున ఈనెల 3వ తేది నుంచి 5వతేది వరకు నగరంలోని కొన్ని ప్రాంతాలకు మూడు రోజులు తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని గత నెల 29న పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశామని పేర్కొన్నారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల రంగారాయుడు చెరువు వద్ద పైప్‌లైన్ల మార్పు చేసే కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేశామని తెలిపారు. మరలా పైప్‌లైన్‌లు ఎప్పుడు మార్పుచేస్తారన్న విషయం పత్రికా ప్రకటన ద్వారా తరువాత తెలియజేస్తామన్నారు. అప్పటి వరకు నగరంలో తాగునీటి సరఫరా యదావిధిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఈమార్పును గమనించాలని కోరారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ జంపాని రవికి మాతృవియోగం

**పరామర్శించిన పలువురు ప్రముఖులు**



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండ మంజులూరు గ్రామం నందు వైఎస్ఆర్సీపీ నాయకులు, మాజీ ఎంపీపీ జంపాని రవిబాబు మాతృమూర్తి నాగేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అద్దంకి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వై వి భద్రారెడ్డి కొండ మంజులూరు జంపాని రవి గృహానికి వెళ్లి నాగేంద్రమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రవిబాబును పరామర్శించారు. వీరి వెంట రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రచార కమిటీ కార్యదర్శి కోయి అంకారావు ,వైఎస్ఆర్సీపీ నాయకులు రాయిని సుబ్బారావు, మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మందా పురుషోత్తం పలువురు వైయస్ఆర్సీపీ నాయకులు గ్రామస్తులు నాగేంద్రమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

## మధుసూదన్‌రావును పరామర్శించిన గరటయ్య

కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన మన్నే మధుసూదన్ రావు ఇటీవల తన ఎడమ చేతికి శస్త్ర చికిత్స చేయించుకోగా విషయం తెలుసుకున్న అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య సోమవారం మేధరమెట్లలోని మధుసూదన్ రావు నివాసానికి వెళ్లి ఆరోగ్య విషయాలు వాకబు చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మేధర మెట్ల కరుణాకర్ మన్నే వేణు కర్నాటి రామారావు కర్నాటి హరి పాల్గొన్నారు.

**పోయినది**

పరిటాల వీరస్వామి తండ్రి తిరుపతయ్య అను వారు తాలూకా ఆస్తి ప్లాటుకు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. గంగవరం శివారు సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ 945/2013 ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. 5.12.2025 తేదీన సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయానికి పనిమీద వచ్చి సంతనూతలపాడు బస్టాండ్ సమీపంలో జిరాక్స్ తీయించుకొని మా బంధువుల ఇంటికి మోటార్ సైకిల్ మీద పోయే క్రమంలో డాక్యుమెంట్ ఉన్న కవరు జారిపోయినది. పైన తెలపబడిన డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల క్రిమినల్ తెలపబడిన చిరునామాకు తెలపవలసినదిగా కోరడమైనది.

**పరిటాల వీరస్వామి తండ్రి తిరుపతయ్య,**
**వలేటివారిపాలెం గ్రామం,**
**వలేటివారిపాలెం మండలం,**
**ప్రకాశం జిల్లా.**

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 62 అర్జీలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 62 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారుల సమస్యలను కూలంకషంగా విని, వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ అర్జీని పోలీస్ శాఖ చట్టపరిధిలో పరిష్కరించడం సాధ్యంకాని పక్షంలో, ఆ సమస్య పరిష్కారానికి సంప్రదించవలసిన అధికారుల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అర్జీలు పదేపదే పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వృద్ధులు, మహిళలను పదేపదే పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాలకు పిలిపించవద్దని సూచించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సంబంధిత విభాగానికి పంపాలని అధికారులకు స్పష్టం చేశారు. కుటుంబ కలహాలు, భూవివాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు తదితర పలు సమస్యల పరిష్కారానికి సంబంధించి 62 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ మహిళా ఎస్ఐ లక్ష్మీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అల్లా బక్షి సహకారంతో ప్రవేట్ ప్రాక్టీస్ ఆత్మీయ సమావేశం బాపట్ల ఎన్జీవో హోంలో సోమవారం జరిగింది. కార్యక్రమంలో బాపట్ల జిల్లాస్థాయి గ్రామీణ వైద్యులుగా ప్రముఖ సేవలందించిన డాక్టర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా ముస్లిం సమైక్య వేదిక ప్రచార కార్యదర్శి పఠాన్ మహమ్మద్ ఖాన్, షేక్ అల్లాబక్షి( జమేదార్ పేట) వైద్య మరి సామాజిక సేవలు గుర్తించి ఆయన్ని ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమం వైద్య సంఘ ప్రెసిడెంట్ మహబూబ్ బేగ్ (చందోలు) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు, (ఆర్ఎంపి) పాల్గొన్నారు



## పలు నేరాలలో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురు పలు నేరాలలో నిందితుడిగా ఉన్న చేదుగుడి అభిరామ్ (23)ని పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సిఐ రాంబాబు ఇతనిది బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెం కు చెందిన వాడిగా, ప్రస్తుతం యాదవపాలెం లో ఉంటున్నట్లు తెలిపారు. అతని వద్దనుండి మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పై బాపట్ల గూడూరు పోలీస్ స్టేషన్ లలో పలు సెక్షన్ల కింద కేసులు ఉన్నట్లు సిఐ రాంబాబు తెలిపారు. మీడియా సమావేశంలో పట్టణ టౌన్ ఎస్ ఐ ఎస్కే నస్రిన్, సిబ్బంది పాల్గొన్నారు



## పదోతరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం ఉన్నత పాఠశాలలో సోమవారం బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు సంస్థ సభ్యుడు కుక్కల కృష్ణారెడ్డి చేతుల మీదగా అందించారు. సొంత నిధులతో ఈ మెటీరియల్ ను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ మెటీరియల్ ను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మకుమా రీస్ ఈశ్వరీయ సంస్థ దేశంలోచాలా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని, విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి,కుమార్, ఇంగ్లీష్ ఉపాధ్యా యుడు సుద్ధపల్లినరసింహారావు, ఆజాద్, మార్కాపురం రామారావు పాల్గొన్నారు.

## కలెక్టర్ వినతిపత్రం సమర్పించిన నల్లమడ రైతు సంఘం సభ్యులు



పర్చూరు, మేజర్‌న్యూస్: నల్లమడ వాగు ఆధునీకరణ తో పాటు గుంటూరు ఛానల్ పర్చూరు పొడిగింపుకు భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని. నల్లమడ రైతు సంఘం సభ్యులు సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో వినోద్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించినకలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత మంత్రి సెక్రటరీని తో చర్చించి . సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని. నల్లమడ రైతు సంఘం సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజ మోహన్ రావు కుక్కపల్లి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణం అధ్యక్షుడు మాట్లాడుతూ అంబటి మురళి వ్యాఖ్యలు సమాజాన్ని ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా, రెచ్చగొట్టే ధోరణిలో అతని మాటలు అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రెయ, అల్లం గోపి, శీలం శ్రీనివాసరావు ,ఫరీద్ మస్తాన్, కొల్లురు వెంకట్రావు,విన్నకోట వీరయ్య నాయుడు, దారా అశోక్, సూరగని శేఖర్, ప్రసాద్, రాఘవేంద్ర మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ మొబైల్ క్యాంపులు ప్రారంభం

మార్టూరు,మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ కార్డు నమోదు కొరకు సోమవారం నుండి మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 6 వ తేదీ వరకు బబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఆధార్ క్యాంపులో మార్టూరు పంచాయతీ పరిధిలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులకు ఆధార్ కార్డు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇదే పాఠశాలలో చిమ్మిరిబండ, రాజు గారి పాలెం, నాగరాజు పల్లి, రాజుపాలెం, జొన్న తాళి, ద్రోణాదుల గ్రామాలకు చెందిన పాఠశాల విద్యార్థులకు ఆధార్ నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రెండో తేదీ నుండి ఆరవ తేదీ వరకు మార్టూరు రాయల్ హైస్కూల్ ప్రాంగణంలో రాయల్ జూనియర్ కళాశాల, రాయల్ పయనీర్ పాఠశాల, శ్రీనివాస హైస్కూలు, శ్రీనివాస పాఠశాల విద్యార్థులకు ఆధార్ నమోదు చేస్తారు. 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు మార్టూరు హర్షిణి కళాశాలలో వివేకానంద మరియు శారదానికేతన్ పాఠశాల విద్యార్థులకు ఆధార్ నమోదు చేస్తారు. బొల్లాపల్లి, తాటివారిపాలెం, కోలలపూడి గ్రామాల పాఠశాలల విద్యార్థులకు కోలలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ తేదీ నుండి ఆరో తేదీ వరకు ఆధార్ నమోదు చేస్తారు. ఇసుక దర్శి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో తేదీ నుండి ఆరో తేదీ వరకు ఆధార్ నమోదు చేస్తారు. కోనంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు కోనంకి మరియు వలపర్ల జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆధార్ నమోదు చేస్తారని ఆయా తేదీలలో సంబంధిత పాఠశాలల విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎంపీడీవో కోరారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు ముఖ్యంగా తమ పిల్లలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా క్రమశిక్షణతో ముందుకు కొనసాగేందుకుగాను తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేనిపక్షంలో వారిపై ఎఫ్.ఐ. ఆర్.నమోదు అయితే వారి జీవితం అంధకారం అవుతుందని ఎస్ఐ అజయ్ బాబు పేర్కొన్నారు. స్థానిక మండల డి ఆర్ డి ఎ. వెలుగు కార్యాలయంలో సంతనూతలపాడు క్లస్టర్ స్థాయిలో సోమవారం జరిగిన మహిళల చట్టాలపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం ప్రసంగిం చారు. ఈ కార్యక్రమానికి మరొక ముఖ్య అతిథి గా సంతనూతలపాడు ఎంపీడీవో. డి. సురేష్ బాబు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి మండల వెలుగు, డిఆర్డిఏ ఏపిఎం. టి. బాబురావు అధ్య క్షత వహించారు. అనంతరం ఎస్సై అజయ్ బాబు మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్ బాలి కలపై అత్యాచారాలు, అనుచిత ప్రవర్తనలకు పాల్పడితే అది మర్డర్ కేసుగా నమోదు అవుతు ందని అజయ్ బాబు ఈ సందర్భంగా వెల్లడిం చారు. ఈ సందర్భంగా సంతనూతల పాడు, మండలంలోని మద్దులూరు, గుమ్మలం పాడు, మైనంపాడు, సంతనూతల పాడు క్లస్టర్ పరిధి లో, మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు లను నిర్వహించారు. వెలు గు సిసి లు లు పి. రామాంజనేయులు ఎన్. చెంచులక్ష్మి,, వి. శ్రీని వాసులు, సిహెచ్. శ్రీనివాసులు పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో వి.వ ఏ. లు, ఈ. నారి, గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని. స్వర్ణ గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రావు. పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, చెప్పులు, నూనెలు. పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నున్న వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సర్పంచ్ మధుసూదన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల సర్వేయర్‌గా వినోద్‌కుమార్



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల సర్వేయర్ గా జి. వినోద్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు పని చేసిన సాంబశివరావు సంతమా గులూరు మండలానికి బదిలీ అయ్యారు. సంతమాగులూరు మండలం నుండి వినోద్ కుమార్ ఇంకొల్లుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరావుకు వీడ్కోలు పలికారు. సాంబశివరావు చేసిన సేవలను తహశీల్దారు ఏ.వి.ఎస్ శ్రీనివాస్ ప్రశంశించారు. కార్యక్రమంలో డి.టి శ్రీలక్ష్మి, ఆర్.ఐ, వి.ఆర్.ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బిట్రా కుటుంబాన్ని పరామర్శించిన కరణం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం ఈపురు పాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి బిట్రా శ్రీనివాసరావు తండ్రి కుమారస్వామ మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం ఈపురుపాలెంలోని వారి నివాసానికి వెళ్లిన మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రి పాలేటి రామరావు లు పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జైసన్ బాబు, చీరాల మరియు వేటపాలెం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చీరాల పట్టణ పార్టీ అధ్యక్షులు, చీరాల నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ కోదండ రామస్వామి వార్షికోత్సవాలు

# హనుమంత వాహనంపై స్వామివారి ఊరేగింపు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన సోమవారం స్వామివారు భక్తులకు భక్తిశ్రద్ధల నడుమ హనుమంత వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన నగరోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమ ఉభయ దాతలైన పోతంశెట్టి నవీన్ కుమార్, భవ్య అక్షిత దంపతులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ వారిని ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం దంపతులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకల్లో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, సత్య నాగమణి దంపతులు, మాగాల వారి పాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య, మాజీ వార్డ్ సభ్యులు వెలుగోలు వెంకటేశ్వర్లు, వీరిశెట్టి సురేష్, ఆకుపాటి రవి, బులిరెడ్డి, రోళ్ళ నరసింహ, బండి వెంకటేశ్వర్లు, బండి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఓబులశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ సెనగపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీలు మలిశెట్టి వరదరాయుడు, అంకిత మోహన్ రావు పర్యవేక్షించారు. వార్షికోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేశారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి.





# వారానికి రెండు రోజులు పొడి చెత్త సేకరణ

**ఒఎంసి కమిషనర్ కె వెంకటేశ్వరరావు వెల్లడి**

ఒంగోలు కార్పొరేషన్,మేజర్ న్యూస్: నగరంలోని ప్రతి ఇంటి నుంచి కార్పొరేషన్ సిబ్బంది వారానికి రెండు రోజులపాటు కేవలం పొడిచెత్తనే సేకరిస్తారని, మిగిలిన ఐదు రోజులు తడిచెత్తను సేకరిస్తారని కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం శానిటేషన్ అధికారులు, స్వచ్ఛమిత్రలతో కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వారంలో ప్రతి బుధవారం, ఆదివారం రోజున ఇళ్ల నుంచి బుట్టల ద్వారా పారిశుధ్య కార్మికులు కేవలం పొడిచెత్తనే స్వీకరిస్తారని తెలిపారు. ఈవిధానాన్ని అమలు చేసేందుకు ప్రయోగాత్మకంగా ఐదు డివిజన్‌లను ఎంపిక చేశామని, ఈవారంలోనే అక్కడ తడి,పొడిచెత్తలను వేర్వేరు రోజుల్లో స్వీకరించే కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. అక్కడ ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా తరువాత మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలో అమలు చేస్తామని తెలిపారు. ఈవిషయంపై స్వచ్ఛ మిత్రలు నగర ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, ఐటిసి ప్రతినిధి సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




లింగసముద్రం,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సమయంలో ఎస్పీ పోలీస్ స్టేషన్ కి వచ్చారు. సందర్భంగా ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ వివరాలను ఎస్పీకి తెలియజేశారు. రికార్డులు పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈయన వెంట కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యం, గుడ్లూరు సిఐ మంగారావు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండించండి: ప్రజా సంఘాలు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామిక జర్నలిస్టులపై వేధింపులను రాజ్యాంగబద్ధంగా ఖండించాలని, ప్రజలు ప్రజాస్వామిక వాదులు వారికి అండగా నిలవాలని పలువురు ప్రజా సంఘాల ప్రతినిదులు విజ్ఞప్తి చేశారు. ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టులపై వేధింపులను నిరశిస్తూ ప్రజా సంఘాల సమన్వయంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సంఘం సలహాదారులు డా. నూకతోటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరిగిన, జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై కక్షపూరిత దాడులను సహించేదే లేదని స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత, ప్రజా, విద్యార్థి, సంఘాల నాయకులు, మేధావులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**కొనకనమిట్ల ప్రజాదర్బార్‌కు పోటెత్తిన జనం**

**అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

**తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన కార్యక్రమం**



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ ఏ. సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రతి ఒక్క అర్జీదారునితో నేరుగా మాట్లాడారు. రెవెన్యూ, పింఛన్లు, తాగునీరు, భూ వివాదాలు మరియు సాగునీటి సరఫరా వంటి అనేక సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన విజ్ఞప్తులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వాటిని ఆయా శాఖల అధికారులకు అప్పగించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రతి గడపకూ అందాలని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క సామాన్యుడు ఇబ్బంది పడకూడదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ప్రజా దర్బార్ కేవలం వినతులు తీసుకోవడానికే కాకుండా, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో తహసిల్దార్ ఏ. సురేష్, ఎండిఓ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ మోర బోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పేరికే సుఖదేవ్, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వెలుగొండ దేవస్థాన చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను సత్కరించిన నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ పి రాజాబాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, అద్దంకి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు శుభాకాంక్షలు తెలియజేశారు. కొండేపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్ము చిట్టిబాబు, వితలాపురం మాజీ సర్పంచ్ పాలిపోగు సాల్మన్ రాజు, బిజెపి ఎస్సీ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్, బిజెపి ఎస్టీ మోర్చా ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు జగన్నాథం వైకుంఠం తదితరులు ఉన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు కు వచ్చిన ఎస్పీ కు పూల బుకేతో స్వాగతం పలికారు. కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య, అలాగే శాంతిభద్రతలపై కొద్దిసేపు ఇద్దరు చర్చించుకున్నారు.

# సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై ఫిర్యాదుల వెల్లువ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల వైకాపా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు చేసిన అసభ్యకర, వ్యక్తిగత విమర్శలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబటి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎక్కడా సంయమనం కోల్పోకుండా, చట్టంపై గౌరవంతో శాంతియుత వాతావరణంలో ఫిర్యాదులు అందచేశారు. గిద్దలూరు నియోజకవర్గంలోని అర్థవీడు, కంభం, బెస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, గిద్దలూరు పోలీస్ స్టేషన్లలో లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, అంబటి రాంబాబు తీరుపై నిప్పులు చెరిగారు. "ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని, కోట్లాది మంది ఆరాధ్య దైవమైన చంద్రబాబు గారిని దూషించడం అంటే ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పై బురద జల్లడం మానుకోవాలని, లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని గిద్దలూరు టీడీపీ నాయకులు హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల







# ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి** కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతోందన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు, భౌతిక దాడులు తప్ప అభివృద్ధి లేదని, తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేసిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు. యద్దనపూడి, పూనూరు ఉపకేంద్రాలపై అధిక లోడ్ కారణంగా లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుండటంతో యనమదలలో కొత్త ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఉపకేంద్ర నిర్మాణానికి స్థలం కేటాయించిన డాక్టర్ లింగా శ్రీనివాసరావు, కేవీ రెడ్డిలను అభినందించారు.




### రూ.17.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పర్చూరు నియోజకవర్గంలో రూ.17 కోట్ల 37 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.1.40 కోట్ల వ్యయంతో యనమదల నుంచి బల్లికురవపోలూరు ఆర్అండ్బీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.85 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. యనమదలలో రూ.4.65 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. దర్శి నుంచి వలపర్ల సమీపంలోని ఎంఎస్ఎంఈ సేజ్ వరకు రూ.6 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.


### రూ.4 కోట్ల స్త్రీ నిధి రుణాలు, 95 మందికి చెక్కులు

స్త్రీ నిధి పథకం కింద రూ.4 కోట్ల రుణాలు మంజూరు మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం 95 మందికి రూ.51,48,729 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. డీఆర్డీఏ సహకారంతో ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కో లబ్ధిదారునికి రూ.70 వేల సబ్సిడీతో 6 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు.











# 57 ఏళ్ల ప్రకాశం.. ప్రగతికి కొత్త దిశ

**మొదటి పేజీ తరువాయి** మంత్రి స్వామి పేర్కొంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా అవతరణ దినోత్సవానికి సంబంధించిన ప్రత్యేక సందేశాలు వినిపించారు.



## కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: నూతనంగా అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఉత్తర్వుల మేరకు పుల్లలచెరువు మండల కేంద్రంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్ఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు,వాహనదారులకు కొత్త చట్టాల్లోని మార్పుల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, వీటిపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాహన దారులు ప్రయాణ సమయాల్లో నిబంధనలు పాటించడంతో పాటు, చట్టపరమైన మార్పులను గమనించాలని కోరారు. చట్టాలపై అవగాహన పెంపొందించు కోండి బాధ్యతగా ఉండండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. చట్టాలను గౌరవించి నేరరహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం

సూర్యప్రతినిధి బాపట్ల



అంగన్వాడి కేంద్రాలకు బాపట్ల సేవా సేతు ద్వారా తల్లి ప్రేమను అనుసంధానించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి కోరారు. బాపట్ల సేవా సేతు ద్వారా అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల సేవా సేతు ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 1,552 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, పూర్తి సౌకర్యాలు కల్పించాలన్నారు. దాతలు అందించే విరాళాలను సద్వినియోగం చేసుకోవడానికి వేదిక ఏర్పాటు చేశామన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉండే ఆరేళ్లలో చిన్నారులకు తల్లి ప్రేమ అందించేలా ప్రక్రి యను ప్రారంభించామన్నారు. ఆయా కేంద్రాలలో ఏ అవసరాలు ఉన్నాయో, వాటన్నిటిని పరిష్కరించ డానికి వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విరాళాల రూపంలో దాతలు ఇచ్చిన వస్తువులకు ధ్రువీకరణ పత్రాలు సమంత శాఖ అధికారులు ఇవ్వాల్సి ఉందన్నారు. కేంద్రాలకు అవసరమైన వన్నీ వెబ్ సైట్ లో పొందుపరచడానికి అంగన్వాడి సూపర్వైజ ర్లు, సిడిపివోలకు లాగిన్ లు ఇస్తామన్నారు. పూర్తి వివరాలను పొందుపరచాలన్నారు. పేదలకు బహుళ ప్రయోజనం కల్పించేలా రూపొందించిన వెబ్ సైట్ ను జయప్రదంగా ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన పి4 స్ఫూర్తితో బాపట్ల సేవా సైతం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధ మాధవి, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## వెంకయ్య ఆశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య ఆశ్రమంలో పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం గణేశునివారి పాలెం గ్రామ వాస్తవ్యులు పిన్నింటి హరిణి, శ్రీహన్, పుట్టినరోజు సందర్భంగా తాతయ్య పిన్నింటి వీరయ్య, నాయనమ్మ వెంకటరత్నం, తండ్రి అనిల్ హారిక కుటుంబ సభ్యులు ఆశ్రమంలో అన్నదానం మరియు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమం అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షుడు మాదాల సాంబశివరావు, ట్రెజరర్ గోరంట్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు మధు మాల కోటేశ్వరరావు, వెంకయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి గూటికి 25 కుటుంబాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని గడికోట పంచాయతీకి చెందిన పలువురు వైసిపి ముఖ్య నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గడికోట గ్రామ పంచా యతీ దేవనగరం గ్రామానికి చెందిన సుమారు 25 కుటుంబాలకు చెందిన వైసిపి ముఖ్య నాయ కులు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ మంద రంగస్వామి, ఎల్ఐసి నరసింహులు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షం లో టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఎమ్మెల్యే వారికి కండువాల కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సారధ్యంలో గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని కొనియాడారు.దీ కార్యక్రమంలో గురుపుసాల రామనారాయణ, చలివేంద్ర వెంకటేశ్వర్లు, బోయిళ్ల శంకర్‌రెడ్డి, మందగిరి పాండు, శివాజి సింగరయ్య, యన్నం వెంకటేశ్వర్లు, ప్రసాద్, చంద్రశేఖర్, దండు చిన్న పుల్లయ్య, ఆదాం, లక్ష్మయ్య, గుర్రయ్య, రంగయ్య, గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, ముత్తూరి వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మఆలయ సమీపంలో దుకాణదారులకు బహిరంగ వేలం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో పోలేరమ్మ దేవస్థానం ఆలయం సమీపంలో ఆరు చిరుదు కాణాలకు సోమవారం బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బైరాగి చౌదరి తెలిపారు. ఈ వేలం పాటలో గత ఏడాది పాటలో రూ.21,37,000లు అమ్మవారికి ఆదాయం రాగా ఈ ఏడాది రూ.26,11, 000లు అమ్మవారికి ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బైరాగి చౌదరి తెలిపారు. అయితే కొబ్బరికాయలు పూజ సామాగ్రి కోసం సప్లై సామాగ్రి అద్దె ఇచ్చుకునేందుకు పాడుకునే పాటదారులు ఎవరూ రాకపోవడంతో ఆ రెండు పాటలు వాయిదా పడినట్లు ఏవో తెలిపారు.

## రుణాలు సకాలంలో చెల్లించండి: స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: డ్వాక్రా గ్రూప్ మహిళలు రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ లేని రుణాలను పొందాలని స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వి వి.జగదీష్ కుమార్ అన్నారు.భట్టిప్రోలు స్టేట్ బ్యాంక్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం డ్వాక్రా మహిళల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగదీష్ కుమార్ ఆరు గ్రూపులకు చెందిన మహిళలకు కోటి 15 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు బ్రాంచ్ మేనేజర్ ధన సింగ్ నాయక్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జగదీష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్వాక్రా మహిళలకు రూ 10 లక్షల వరకు తీసుకున్న రుణాలు వడ్డీ రాయితీని అందిస్తున్నందున వాటి ని సద్వినిచేసుకుంటూ ఆర్థికంగా నిలబడేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను పొందాలన్నారు.ఓక్కో గ్రూపునకు రూ 20 లక్షల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని కాదు పది లక్షలు చాలు అనుకుంటే అవసర మైనప్పుడు రూ 30 లక్షలు పొందలేకపోవచ్చు నన్నారు. రుణాలను సద్విని తీసుకొని ఆదాయాలను పెంచుకునే విధంగా చూడాలన్నారు.స్టేట్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ధరణి గ్రూపుకు రూ 20 లక్షలు,గాంధీ గ్రూపుకు రూ 20 లక్షలు, అరవింద గ్రూపు కు 20 లక్షలు,వైష్ణవి గ్రూపుకు 15 లక్షలు,బిస్మిల్లా గ్రూపు కు 20 లక్షలు,శ్రీ సాయిరామ గ్రూపుకు రూ 20 లక్షల చెక్కులను అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ సీసీలు బ్యాంక్ సిబ్బంది,డ్వాక్రా మహిళలు,డ్వాక్రా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటవారిపాలెం పంటకాల్వలో యువతి మృతదేహం లభ్యం

- అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు
- మృతురాలు నాగమల్లేశ్వరిగా గుర్తింపు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం తోటవారిపాలెంలో సోమవారం పంటకాల్వలో గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. తోటవారిపాలెం అంబేద్కర్ నగర్ జంక్షన్ సమీపంలో, జాతీయ రహదారి పక్కన ఉన్న పొలాల మధ్యగా ప్రవహించే కాల్వలో ఓ యువతి మృతదేహం నీటిలో తేలియాడుతూ స్థానికులకు కనిపించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న డీఎస్పీ ఎండి మోయిన్, ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని కాల్వ నుంచి బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిలకపచ్చ రంగు పంజాబీ డ్రెస్



ధరించి ఉన్న యువతి ఎవరు? ఆమె మృతి ఎలా సంభవించింది? అనే కోణాల్లో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగం గా మృతురాలు వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరి (32)గా పోలీసులు గుర్తించారు. ఆమె మృతి వెనుక కారణాలపై స్పష్టత రావాల్సి ఉండగా, పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి నిదర్శనం కేంద్ర బడ్జెట్

### బిజెపి నేత వెంకట సత్యం



సియస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ దేశాభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తుందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకట సత్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా వెంకట సత్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా వెంకట సత్యం మాట్లాడుతూ కేంద్రంలో 9సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు దక్కుతుందని అదే విధంగా బడ్జెట్ నందు వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక ప్రగతి, గ్రామాల అభివృద్ధి, రక్షణ రంగం, దేశాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడం పట్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఇండ్ల వెంకట సత్యం అన్నారు.

## కనకనాగవరపమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ




వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రావూరిపేటలో వెలసి ఉన్న శ్రీ శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సతీష్‌బాబు ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ పోతిని శ్రీనివాసరావు, చైర్మన్ వలేటి ఆంజనేయులు, ధర్మకర్తలు యర్రా శివనాగమల్లేశ్వరి, గోవిందు సుబ్బారావు, చప్పిడి వెంకటరావుతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వెలసి శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామ పురోహితుల సమక్షంలో శాస్త్రోక్తంగా వేడుకలకు అంకురార్పణ జరిగింది. శాస్త్రోక్తంగా ప్రారంభ వేడుకలు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం ఆలయన అర్చకులు కారంపూడి రమణాచార్యులు, సాయి మోహన్, గ్రామ పురోహితులు ఓరుగంటి ప్రసాద్, బాబీల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య విశేష పూజలు నిర్వహించారు.



## పంటల నమోదు రైతులే స్వయంగా చేసుకుంటే పారదర్శకత ఉంటుంది : వ్యవసాయ అధికారి

మార్టూరు, మేజర్‌న్యూస్: రైతులు తాము సాగు చేస్తున్న భూముల పంటల వివరాలు తామే స్వయంగా పంటల నమోదు చేసుకోవడం వలన ఖచ్చితత్వం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల అన్నారు. మండలంలోని ఇసుక దర్శి, మార్టూరు గ్రామాల్లోని రైతులకు సోమవారం పంటల నమోదు పట్ల అవగాహన కల్పిస్తూ ఆమె రైతులతో మాట్లాడారు. సందర్భంగా ఆమె ఏ. పి. ఏ. ఐ. ఎం. ఎస్ రైతు సలహా యాప్ ద్వారా రైతులు స్వయంగా తమ పంటల నమోదు చేసుకునే విష యమై అవగాహన కల్పించారు. రైతులు తమ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ రైతు యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా స్వయంగా పంటలు నమోదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమం లో ఏడిఏ అన్నపూర్ణ, మరియు మార్టూరు ఏ.డి.ఏ. సుదర్శన్ రాజు, ఏఓ రామినేని లావణ్య, రాధాకృష్ణ, దర్శి మరియు మార్టూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్

❑ ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కార్యాలయంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి మారుమూల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. తమ గ్రామాల్లోని సమస్యలను, ఇబ్బందులను అర్జీల రూపంలో అందచేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పెన్షన్లు, రేషన్ కార్డులు సమస్యలు, సాగునీరు, తాగునీటి ఇబ్బందులు, భూసంబంధిత వివాదాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారించారు. సమస్య తీవ్రతను బట్టి సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, గడువులోగా వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ప్రజలు ఎమ్మెల్యేకి హర్షం వ్యక్తం చేశారు.



## సమస్యలు పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కువగా రెవిన్యూ సమస్యలపై రైతుల నుండి అర్జీలు వస్తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్‌ఎస్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తహసీల్దార్లు సమస్యలు పరిష్కరించకపోతే ఆర్డీఓ, జిల్లా కలెక్టర్లకు అర్జీలు అందచేసి రసీదులు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ సమావేశాల లోపు సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర స్థాయి అధికారులతో కనిగిరిలో ప్రజాదర్బార్‌లో రెవిన్యూ, ఆర్‌డబ్ల్యుయస్, పంచాయతీ రాజ్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించి 85 అర్జీలు వచ్చాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 44 అర్జీలు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్, డిఎల్‌డిఎఓ కె.శ్రీనివాసులు రెడ్డి, విద్యుత్ ఈఈ ఉమాకాంత్, ఏడిఏ షేక్ జైనులాబ్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ నీచ రాజకీయాలు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కుతంత్రాలు జగన్ పన్నుతున్నారని, రాష్ట్రంలో గందరగోళం లేపి అలజడు లేపి రాష్ట్రానికి వచ్చే కంపెనీలు అడ్డుకునే ధోరణిలో జగన్ కుయుక్తులు పన్నుతున్నాడని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దేశ రాజకీయ చరిత్రలో అవినీతి మచ్చలేని ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని డా.గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు నాయుడుకి క్లీన్ చిట్ ఇవ్వడం ఆయన మచ్చలేని వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ నేర్పించి వారి జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ఉద్యోగాలు సంపాదించేలా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంని తీసుకొస్తే స్కామ్ అంటూ వైసిపి చేసిన దుష్ప్రచారం అవాస్తవమని నిరూపితం కావడం శుభపరిణామని డా.లక్ష్మి పేర్కొన్నారు.



## పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 43 ఫిర్యాదులు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించటయే లక్ష్యంగా జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదరులను పోలీస్ అధికారులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు, పొదిలి సిఐ యం.రాజేష్ కుమార్, పామూరు సిఐ శ్రీనివాసరావు, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిని సుప్రజకు అవార్డు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



సియస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం కనిగిరిలో శ్యామల వెంకట రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పదవ తరగతి విద్యార్థులకు జరిగిన టాలెంట్ పరీక్షలో మండలంలోని శీలంవారిపల్లె కదరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గుర్రం సుప్రజ అను విద్యార్థినీ ఉత్తమ ప్రతిభ కనపరచి నియోజకవర్గ స్థాయిలో మూడవ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డు నగదు పారితోషికంను విద్యార్థినీ సుప్రజకు అందచేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయి టాలెంట్ పరీక్షలో మూడవ స్థానం సాధించిన విద్యార్థినీ సుప్రజను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు, డిసియంయస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## పీ4 స్ఫూర్తితో 'బాపట్ల సేవా సేతు' ప్రారంభం: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలను తొలగించేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పీ4 స్ఫూర్తితో దాతలను, వసతి గృహాలను అనుసంధానించే లక్ష్యంతో రూపొందించిన 'బాపట్ల సేవా సేతు' (bapatla.EL91.com) పోర్టల్‌కు మంచి స్పందన లభిస్తోంది. కలెక్టర్ పిలుపునకు స్పందించిన చీరాలకు చెందిన కృతి ఫౌండేషన్ సోమవారం జిల్లాలోని రెండు విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు చేయూతనందించింది. చీరాల మండలం ఈపురుపాలెం పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల కోసం 16 కుర్చీలను అందజేయగా, పర్చూరు మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర వసతి గృహంలో విద్యార్థుల కోసం 47 బకెట్లు, మగ్గులను పంపిణీ చేశారు. వసతి గృహాల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన కృతి ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ ప్రతినిధులు ఉదత చంద్రశేఖర్, టి. ఝాన్సీ కళ, మలిపెద్ది వీరబాబు, వాలంటీర్ బొమ్మిరెడ్డి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడానికి శ్రద్ధ తీసుకోవాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఎంతో వ్యయప్రయాసలతో వస్తారని వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రభుత్వ విధించిన గడువులోగా పరిష్కరించడానికి తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవిన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయని రాబోయే 6 నెలల్లో రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి, కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖాధికారి పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.టి.వాణిశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాలాజి నాయక్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ఆదిరెడ్డి, మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత నియమాలను ప్రతిఒక్కరూ కచ్చితంగా పాటించాలి

**- జెసి శ్రీనివాసులు**

సూర్యప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని తెలియచేస్తూ పోలీసులు, విద్యార్థులు, ప్రజలు కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు సందర్భంగా మార్కాపురం పట్టణంలో అధికారులు, పోలీసులు, విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. ప్లకార్డులతో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు



ప్రమాదాలు తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు తప్పని సరిగా రహదారి నియమనిబంధనలు పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియచేశారు. ఈకార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు, టౌన్ ఎస్సై సైదుబాబు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మక్కెన థామస్ 76వ సారి రక్తదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎంఎంఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు మక్కెన థామస్ 76వ సారి రక్తదానం చేశారు. ఆస్టర్ సంఘమిత్ర హాస్పిటల్లో అత్యవసర చికిత్స నిమిత్తం రక్తం అవసరం పడటంతో సమాచారం అందుకున్న థామస్ హుటాహుటీన అక్కడికి వెళ్లి స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. దీంతో ఆయన 76వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు.

# మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్‌పై అవగాహన




వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలో మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకం లబ్ధిదారులు, వారి తల్లిదండ్రులు, గార్డియన్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టీ. ఝాన్సీ పాల్గొని మాట్లాడారు. నిరాదరణకు గురైన, అనాథ పిల్లల సంక్షేమమే మిషన్ వాత్సల్య పథక ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 2023 నుంచి 2026 వరకు అర్హులైన 57 మంది పిల్లల చదువు, ఆరోగ్యం, అభివృద్ధి స్థితి గతులపై తల్లిదండ్రులు, సంరక్షకులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికలు ఈ పథకానికి అర్హులని, తల్లిదండ్రులు లేని వారు, విధవలు, విడాకులు తీసుకున్న మహిళల పిల్లలు, హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రభావిత కుటుంబాల పిల్లలు, అంగవైకల్యం ఉన్న తల్లిదండ్రుల పిల్లలు అర్హులుగా నిర్ణయిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 72 వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ. 96 వేల లోపు ఉన్న కుటుం బాలు అర్హులని పేర్కొన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహా లను నివారించడం లో అందరూ సహకరిం చాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు 202324, 202425 సంవత్సరాలకు గాను రూ. 24 వేల చొప్పున, ఈ ఏడాది రూ. 6 వేల మొత్తాన్ని జిల్లా కార్యాలయం ద్వారా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ బడ్జెట్‌ను బట్టి మిగిలిన విడతలు విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్పాన్సర్‌షిప్ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణం తొలగించాలంటూ వినతి

చీరాల, మేజర్‌న్యూస్: పేరాల మసీదు సమీపంలో ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాన్ని వెంటనే ఆపివేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. సోమవారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఇదే విషయమై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ గుడి -బడి సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయొద్దు అంటూ ప్రభుత్వాలు చెబుతుంటే.. అధికారులు మాత్రం ఇష్టానుసారంగా మద్యం దుకాణాలకు పర్మిషన్ లు ఇస్తున్నారన్నారు. ముఖ్యంగా పేరాల మసీదుకు వెనకవైపు మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే భక్తుల మనోభావాలు పూర్తిగా దెబ్బతింటాయని చెప్పారు. ప్రజా ప్రతినిధి, అధికారులు దీనిపై దృష్టి పెట్టి మద్యం దుకాణం నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో జానీ,అహ్మద్, కరీముల్లా, బుడి, ఇస్మాయిల్, సాజిద్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.



## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటిపై చర్యలు చేపట్టాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి, అంబటి రాంబాబు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా డిమాండ్ చేశారు. రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం గం. 3 లకు భట్టిప్రోలు రథం సెంటర్లో అంబటి రాంబాబు మరియు జోగి రమేష్ దిష్టిబొమ్మలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలను ఊరేగిస్తూ స్థానిక రథం సెంటర్ నుండి చావలి బస్టాండ్ సెంటర్ నుండి,మెయిన్ బస్టాండ్ వరకు వెళ్లి అక్కడ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు. అక్కడ ఎస్ఐ ఎం శివయ్యకు లిఖితపూర్వకంగా అంబటి రాంబాబు పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,డొక్కు పెద్ద శ్రీనివాసరావు,ఆదిన తాండవ కృష్ణ, డొక్కు చిన శ్రీనివాసరావు, పునుగుపాటి పున్నారావు, యార్లగడ్డ పాండురంగారావు,బలిజేపల్లి అర్జునరావు, వేల్పూరి నాగేశ్వరరావు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక కృషివల్లే నిజాంపట్నం మండలంలో కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపాలెం పంచాయతీలోపలు అభివృద్ధి పనులకు శివప్రసాద్ శంకుస్థాపనలు చేశారు. రూ 36 లక్షల వ్యయంతో వెల్నెస్ సెంటర్ (ఆరోగ్య కేంద్రం), కు నిర్మాణం రూ 25 లక్షల వ్యయంతో జల్ జీవన్ మిషన్ పథకం కింద రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి అన్నారు. రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామంలోని అంతర్గత రహదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, రేపల్లె నియోజకవర్గ జనసేన పిఓసి మత్తి భాస్కరరావు, నిజాంపట్నం మండల టిడిపి అధ్యక్షులు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్), బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు గుర్రం మురాహరి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామ కుమార్, స్థానిక టిడిపి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణంపై తనిఖీ నిర్వహించిన ఆర్డీవో



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో తటవర్తి భానురేఖ, భర్త లక్ష్మీ నారాయణ నిర్వహిస్తున్న చౌక ధరల దుకాణం నెంబరు. 0789014 ను ఆర్డీవో సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉండవలసిన బియ్యం నిల్వలు 3710 కేజీలకు గాను, 5445 కేజీలు ఉన్నందున, అనగా 1735 కేజీల బియ్యం ఎక్కువ ఉండడంతో షాపుపై జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టులో కేసు నమోదు చేశారు. డీలర్ పై తగు చర్యలు ఉంటాయని ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భముగా డీలర్లు అందరికి చెప్పేది అందరూ ప్రతి నెల 26వ తారీఖు నుండి ఆ నెలాఖరు వరకు వయో వృద్ధులు (65 సం. దాటిన వారికి) దివ్యాంగుల కు వారి ఇంటి వద్దనే నిత్యావసర సరుకులను తప్పక పంపిణీ చేయవలెను ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు క్రమం తప్పకుండా సమయానికి షాప్ తెరచి కార్డుదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి. షాపు లో నిత్యవసర వస్తువులు ఉండవలసిన దానికంటే ఎక్కువ ఉండరాదు. అలా షాపు యజమానులపై కేసులు నమోదు చేయబడతాయి. ఈ తనిఖీలలో సి ఎస్ డి టి, బాపట్ల సివిల్ ఫణి కుమార్, బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టివారి పాలెం WRS (విఆర్ఓ) నాగేశ్వరరావు, VRO లు సుధీర్, జాషువ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిపై దుష్ప్రచారం చేస్తున్న కూటమిపై చర్యలు తీసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలు చేసిన అబద్ధపు ఆరోపణలపైన పోస్టర్లపైన ఎవరి పేరు లేని వైనం ప్రింటింగ్ సంస్థ పేరు లేకపోవడం, ఎవరు ఈ ఫ్లెక్సీలను ఆయా ప్రదేశాలలో ఏర్పాటు చేశారో తెలియని పరిస్థితులలో అబద్ధపు ప్రచారం చేసిన కూటమి నేతలపైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో వెలిసిన ఫ్లెక్సీ నీ తీసివేయాలని పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నేతలు చేసిన ఆరోపణలు నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారించిన నేపథ్యంలో హిందువుల మనోభావాలను కించపరిచిన కూటమి నేతలపైన వాస్తవలు వెలుగులోకి రావడంతో దిక్కుతోచని కూటమి నేతలు ముఖ్య మంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలను పెడుతూ, ఆ ఫ్లెక్సీలపై వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ టీటీడీ ఛైర్మన్లు డా వై.వి. సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలను వేసి ఇంకనూ ఆరోపణలను ఆపాదిస్తూ ఉన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జాయింట్ సెక్రటరీ లు చిత్రాల ఓబెద్,చిమటా బాలాజీ, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు కరేటి శేషగిరి,మేడికొండ అని ల్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, వైయ స్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శక్తి బృందం ఆదర్శలో అవగాహన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఆదర్శ హైస్కూలులో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి బృందం ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ ఈ యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యాప్ దోహదపడుతుందన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని సూచించారు. హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112, 181,1091,1098 కు సమస్య వచ్చిన ప్పుడు కాల్ చేస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సుబ్బారావు, పి.సి కే. సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయ భాస్కర్, సునీత, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని నిరాశ పరిచారు



రేపల్లె , మేజర్‌న్యూస్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-2027 ఆర్థిక సంవత్సరా నికి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనేత రం గాన్ని నిరాశ పరిచారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సం ఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. సోమవారం ఆయ న రేపల్లె లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనే తకు గతంలో మాదిరిగా రెండు వందల కోట్ల రూపాయలు మాత్రమే కేటా యిం చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకను జౌళీ శాఖ నుంచి విడ గొట్టి చేనేతలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బడ్జెట్ లో 25 వేల కోట్లు కేటాయించా లన్న డిమాండ్ ను పట్టించుకోలేదని బాలాజీ ఆరోపి ంచారు.



## భట్టిప్రోలు పిఎస్సీ అభివృద్ధి కమిటీ సమావేశం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం చైర్పర్సన్ దావులూరి వెంకట లలిత కుమారి అధ్యక్షతన భట్టిప్రోలు పీహెచ్సీ నందు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం నందు దావూరి వెంకట లలిత కుమారి,భట్టిప్రోలు సర్పంచ్ ధార రవికిరణ్మయి,సూరేపల్లి సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి,జెడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి,ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,మండల తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,వైద్యురాలు మొహాసిన తాజ్,పిహెచ్సి సీనియర్ అసిస్టెంట్ బి శ్రీనివాసరావు జమ ఖర్చులు తెలియజేసి ఆసుపత్రి నందు 2025..26 ఆర్థిక సంవత్సరంలో వివిధ స్థాయి సిబ్బందిచే ఖర్చు చేయబడిన ఖర్చులు సేకరించి తీర్మానించబడి కమిటీ ఆమోదించింది. ఈ కార్యక్రమాలో సి హెచ్ ఓ మంగరాజు మరియు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.



## రామ్‌చరణ్ ఉపాసన దంపతులపై పూజలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో శ్రీ సువర్చల సమీత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ ఉపాసన దంపతులకు కమల పిల్లలు పుట్టిన సందర్భంగా వారి కుటుంబనికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారికి ఆకు పూజ సోమవారం మెగాస్టార్ అభిమానులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు విన్నకోట సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత వెన్నకోట సురేష్, విష్ణు మొలకల చంద్రమోహన్ సేలం శ్రీనివాస్ కుమార్ గొట్టిపాటి శ్రీకృష్ణ దాసరి ఏసుబాబు కారుమూరి ఆంజనేష్ పసుపులేటి మహేష్ వడ్రాణం బ్రహ్మం విజయరావు నరేష్ అంకిరెడ్డి అనూష్ మాడ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఘనంగా శ్రీవేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని దక్షిణం బజారు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ పూజారి భాగవతుల శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ ఉత్సవంలో పాల్గొన్న దంపతులు వాయుగుండ్ల మోహన్‌రావు, వెంకటశితా నాగలక్ష్మీ దంపతులు, వాయుగుండ్ల జాలయ్య సుధావలి, తూనుగుంట శ్రీనివాసులు లక్ష్మీరాజ్యం, లక్కరాజుల రాజగోపాల్ సీతాలక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులందరూ పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవానికి హాజరైన భక్తులకు, పట్టణ ప్రజలందరికి స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని ఆశీర్వాదాలు అందజేశారు.

## ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం



గిద్దలూరు మేజర్‌న్యూస్: షేక్ ఫాతిమా బి గుంటూరులో నివాసం ఉంటున్నారు ఆమెకు ఇద్దరు పిల్లలు అబ్దుల్ రజాక్ బీటెక్ సెకండియర్ ,షేక్ రుక్షాన ఇంటర్ ఫస్టియర్ బైపీసీ చదువుతున్నారు ఫాతిమా భర్త తాగుడుకు బానిసై సంసారం, పిల్లలను గాలికి వదిలేసి భార్యకు విడాకులు ఇచ్చాడు. ఫాతిమాభి చిన్న చిరుద్యోగం చేస్తూ పిల్లలు చదివించుకుంటూ ఉంది ఈ మధ్యకాలం లో ఆమె ఆరోగ్యం సరిగా లేక పిల్లల ఫీజు కట్టడానికి డబ్బులు లేక ఫాతిమా సేవా సంస్థను సహాయం చేయవలసిందిగా కోరడమైనది ఫాతిమా సేవా సంస్థ గ్రూప్ అధ్యక్షులు నంద్యాల కాశింవలి టీచర్ ఆమె పరిస్థితి గమనించి, ఫాతిమా గ్రూపు నుంచి మరియు నూర్ భాషా షాది డాట్ కం గ్రూప్ సభ్యుల ద్వారా జమ అయిన మొత్తం 30,000 రూపాయలు విద్య కానుకగా ఫాతిమా అకౌంట్ పుస్తకములో జమ చేశారు ఈ సందర్భంగా సంస్థ అధిపతి కాశిం వలి టీచర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభాలతో అనాధలకు నిరుపేదలకు సేవ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మన వంతు సహకారంగా పేదలకు సహాయం చేసిన భగవంతుని యొక్క కృపా కటాక్షాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## యుఎఫ్ఎస్ సర్వేను విజయవంతం

జరుగుమల్లి మేజర్ న్యూస్ ప్రభుత్వం గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన యు ఎఫ్ ఎస్ సర్వేను విజయవంతం చేపట్టాలని జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి పి.సుబ్బారావు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని తూమాడు గ్రామంలో నిర్వహిస్తున్న యు ఎఫ్ ఎస్ సర్వేను సందర్శించారు ఈ సర్వేలో అవకతవకలు జరగకుండా బాధ్యతతో విధులు చేపట్టాలన్నారు చేసే పని సక్రమంగా ఉండాలని మరోసారి గుర్తు చేశారు ఇచ్చిన టార్గెట్ పూర్తిచేసుకుటకు సిబ్బంది సహకరించాలన్నారు ఈయన వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులకు ఆదేశం

మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఎంతో వ్యయ ప్రయాసలతో వస్తారని వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవా లన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రభుత్వ విధించిన గడువులోగా పరిష్క రించడానికి తీసుకోవాలని ఆయన



చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను తృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ సమస్యల ను పరిష్కరించడానికి ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి అర్జీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగు నీరు భోజన సౌకర్యా లను కల్పించామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవిన్యూఅంశాలకు సంబంధించి అర్జీలు ప్రజలనుండి వస్తున్నా యని రాబోయే 6 నెలల్లో రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కపురం రెవెన్యూ డివిజనల్ అధికారి శివరామి రెడ్డి,కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖఅధికారి పద్మావ తి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వాణిశ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాలాజీ నాయక్, జిల్లాఉద్యా నవనశాఖ అధికారి ఆదిరెడ్డి, మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి విశిష్టత,త్రైత సిద్ధాంత భగవద్గీతలపై అవగాహన

బల్లికురవ మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నరసరావుపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కొమ్మినేనివార పాలెం అద్దంకి పరిధిలోని గోవాడ,చిన్నకొత్తపల్లి గ్రామాల్లో ప్రచార రథంతో పర్యటించారు. త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల, మహాశివరాత్రి ప్రాధాన్యతలను ప్రజలకు వివరించారు. మహాశివరాత్రి ప్రాధాన్యతను ఈ విధంగా వివరించారు. శివలింగం పైన ఉన్న మూడు విభూతి రేఖలు జీవాత్మ,పరమాత్మ లకు గుర్తు అని,ఆత్మ ను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడని వివరించారు.



మధ్యలో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారు. మూడు ఆత్మల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్యమైన విషయం అన్నారు. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి శ్రద్ధగా జ్ఞానం పొంది ఇతరు లకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని తెలియ చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక కమిటీ అధ్యక్షుడు, ఘడియం పెద్దరెడ్డి, రమేష్, పగడాల రామయ్య, కోవూరి చిన్న వెంకటేశ్వర్లు, కుంచాల చిన్నవెంకయ్య, హరిదాసు నగేష్, జమ్ముల సీతయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### కొనకనమిట్ల ప్రజాదర్బార్‌కు పోటెత్తిన జనం

### అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

### తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన కార్యక్రమం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ ఏ. సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రతి ఒక్క అర్జీదారునితో నేరుగా మాట్లాడారు. రెవెన్యూ, పింఛన్లు, తాగునీరు, భూ వివాదాలు మరియు సాగునీటి సరఫరా వంటి అనేక సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన విజ్ఞప్తులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వాటిని ఆయా శాఖల అధికారులకు అప్పగించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రతి గడపకూ అందాలని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క సామాన్యుడు ఇబ్బంది పడకూడదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ప్రజా దర్బార్ కేవలం వినతులు తీసుకోవడానికే కాకుండా, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో తహసిల్దార్ ఏ. సురేష్, ఎండిఓ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ మోర బోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పేరికే సుఖదేవ్, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వెలుగొండ దేవస్థాన చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: నూతనంగా అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఉత్తర్వుల మేరకు పుల్లలచెరువు మండల కేంద్రంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఎస్ఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు,వాహనదారులకు కొత్త చట్టాల్లోని మార్పుల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, వీటిపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యంగా వాహనదారులు ప్రయాణ సమయాల్లో నిబంధనలు పాటించడంతో పాటు, చట్టపరమైన మార్పులను గమనించాలని కోరారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకోండి బాధ్యతగా ఉండండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. చట్టాలను గౌరవించి నేరరహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో ఎంపీడీవో

వెలిగండ్ల మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ( యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ) సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో సచివాలయ సిబ్బంది పాల్గొని వంద శాతం పూర్తి చేయాలని ఎంపీడీవో రెడ్డి గారి గంగాధర్ తెలిపారు. ట్రైనింగ్ ముగించుకొని సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కంకణంపాడు, పాపిరెడ్డిపల్లి, పందువ నాగులవరం, గుడిపాటిపల్లి తదితర గ్రామాల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించారు ఆయన మాట్లాడుతూ రెండో తేదీ సోమవారం నుండి బుధవారం వరకు సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు .